

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీని టచ్ చేస్తే సహించేది లేదు

- ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి తీసుకుంటున్నారు
- పోలీస్ అధికారులు పక్షపాత వైఖరిని విడనాడాలి
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

హుజూర్‌నగర్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. భారతదేశ చరిత్రలో ఏనాడు లేని విధంగా కేవలం నాలుగు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకత నుంచి బయట పడేందుకు పోలీస్ వ్యవస్థను పావులాగా వాడుకుంటున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలోని ఇద్దరు మంత్రులు అధికారాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు దుయ్యబట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ పక్షపాత వైఖరిని అవలంభించ లేదన్నారు. పోలీసులను ఉపమోగించుకుని అక్రమ కేసులను కార్యకర్తలపై బనాయించి భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు వేయించుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నదని మండిపడ్డారు. 5 లక్షల మెజార్టీతో ఎంపీ ఎన్నికల్లో గెలుస్తామని చెప్పిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఓటమి భయంతోనే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ నాయకులను కొట్టడం, కనీసం వారి నుంచి ఫిర్యాదులు కూడా స్వీకరించకుండా తిరిగి వారిపైనే తప్పుడు కేసులు నమోదు చేస్తుండంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని సూచించారు. నల్లగొండ ఎంపీ ఎన్నికలకు ఇన్‌ఛార్జీగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనే మెజార్టీ రాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రచారానికి వెళితే ఓటమి భయంతో అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. నాలుగు నెలలకే పోలీసులను విచ్చలవిడిగా వాడితే ఇంకా నాలుగున్నరేళ్ల పరిపాలనను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా కొనసాగిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల దాడులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడొద్దన్నారు. వారికి అండగా ఉంటామన్నారు. కేసీఆర్ కార్యకర్తల కోసం లీగల్ సెల్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నల్లగొండ జిల్లాలో భారీ మెజార్టీతో ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ గెలుస్తుందని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను నమ్మి మోసపోయిన ప్రజలు తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని గుర్తించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎన్నికల ఇన్‌ఛార్జీ ఒంటెద్దు నరసింహారెడ్డి, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, చింతలపాలెం ఎంపీపీ వెంకట్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్, నాయకులు వేములూరి రంగాచారి, పాలేటి రామారావు, బసవయ్య, రాంబాబు, భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అంజి పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

- ఆర్డీఓ శ్రీనివాసులు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

మఠంపల్లి, ఏప్రిల్ 27 : సెక్టోరియల్ అధికారులు, బూత్ లెవల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 45 పోలింగ్ స్టేషన్లలో 25 లొకేషన్స్ ఉన్నాయని, నలుగురు సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు పరిశీలించాలని సూచించారు. బీఎల్ఓలు పోలింగ్ స్లిప్పులు అందించాలన్నారు. సెక్టోరియల్ అధికారులు వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ మంగా రాథోడ్, రెవెన్యూ అధికారులు, పలు శాఖల ఏఈ, డీఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలి

- ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ

గరిడేపల్లిలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ

గరిడేపల్లి, ఏప్రిల్ 27 : ఉపాధి హామీ కూలీలు పనులు చేసే వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వనజ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి పనుల్లో భాగంగా చేపట్టిన చెరువు పూడికతీత పనులను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పనులు చేసే చోట కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు ఈ సందర్భహంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందించారు.

అలాగే పనులు జరుగుతున్న ప్రదేశం వద్ద గ్రామ పంచాయతీ సహకారంతో షేడ్‌నెట్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మౌలానా, ఈసీ సుజాత, టీఏ శిరీష, పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఎస్ఏ సరిత, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

- మాజీ సర్పంచ్ వెంకటరత్నంబాబు

బ్రహ్మంగారి దేవాలయంలో పూజలో పాల్గొన్న వెంకటరత్నంబాబు

కోదాడ రూరల్, ఏప్రిల్ 27 : అన్నదానం మహా దానమని కోదాడ మాజీ సర్పంచ్ ఏర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. శనివారం పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మాలధారులకు దాతతుంకోజు రంగాచారి, తుంకోజు కృష్ణాచారి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పూజారి కృష్ణ, బసవోజు పుల్లాచారి, అన్నదేవర సతీశ్‌కుమార్, సంకోజు పరిపూర్ణాచారి, ఓడేంపూడి కృష్ణ, శంకర్, జగ్గయ్య, పురుషోత్తం, బ్రహ్మచారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది దారి పొడువునా రాజీలేని యుద్ధమే

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నాగారం : నాగారంలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

తిరుమలగిరి : తిరుమలగిరిలో పార్టీ జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

aనాగారం, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ పార్టీ పుట్టుకే ఒక సంచలనం అని.. దారి పొడువునా రాజీలేని యుద్ధమే అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే స్వగ్రామం నాగారంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల నడుమ ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలో గులాబి పార్టీ ప్రస్థానం అనితర సాధ్యమన్నారు. ఆత్మగౌరవం, అభివృద్ధి పరిమళాలు అందుకున్న స్వీయ రాజకీయ పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, శోభన్‌బాబు, సీనియర్ నాయకుడు గుండగాని అంబయ్య, ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, కురం వెంకన్న, సైదులు, సత్తయ్య, నరసింహారెడ్డి, మల్లేశ్, అశోక్, చిరంజీవి, ఎల్లయ్య, మురళి, మల్లయ్య, సోమనర్సయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా చేసిన పోరాటంతో తెలంగాణ సాధ్యమైందన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గౌడిచర్ల సత్యనారాయణ, మల్లెపాక వెంకన్న, తడకమల్ల రవికుమార్, ఉప్పల నాగమల్లు, గోపగాని శ్రీనివాస్, మల్లెపాక రాములు, బొంకూరి మల్లేశ్, కొండగడుపుల వెంకటేశ్, తడకమల్ల మల్లికార్జున్, గోపగాని వెంకన్న, వెంకట్, మనోజ్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ గులాబీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, నాగెల్లి శ్రవణ్‌కుమార్, సూరారపు రాజు, దామెర్ల వెంకన్న, తిరుమల్‌రావు, బీఎస్ ముదిరాజ్, మల్లాల నర్సయ్య, గుండ్ల నాగయ్య, పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బత్తుల సాయిల్‌గౌడ్, గాజుల తిరుమలరావు, బత్తుల విజయ్, మహేశ్వరం మల్లికార్జున్, బత్తుల విద్యాసాగర్, మూరగుండ్ల సైదులు, మొగుళ్ల వెంకన్న, కొశ్చర్ల బాబు, గిరి, సురేందర్, యాదగిరి పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ గులాబీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, నాగెల్లి శ్రవణ్‌కుమార్, సూరారపు రాజు, దామెర్ల వెంకన్న, తిరుమల్‌రావు, బీఎస్ ముదిరాజ్, మల్లాల నర్సయ్య, గుండ్ల నాగయ్య, పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పాలకవీడు మండలాధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, నాయకులు పిచ్చిరెడ్డి, రాములు, సుందరయ్య, శ్రీను, శ్రీనునాయక్, వెంకన్న, హుస్సేన్, సైదిరెడ్డి, భరత్, సీతారాములు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

నాగారం : నాగారంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో జెండా ఎగురవేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

మద్దిరాల : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గులాబీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్

నూతనకల్ : మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య

అర్వపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్

నేరేడుచర్ల : నేరేడుచర్లలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట మార్కెట్‌లో సజావుగా కాంటాలు

- గన్నీ బస్తాల్లో కాంటాలు వేసిన హమాలీలు

వెలిదండలో మాట్లాడుతున్న లక్ష్మయ్య

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 27 : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కాంటాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. సమస్యల పరిష్కారం కోరుతూ హమాలీలు శుక్రవారం మెరుపు సమ్మెకు దిగి కాంటాలు నిలిపివేసిన విషయం తెలిసిందే. అధికారులు స్పందించి ఖరీదుదారులతో మాట్లాడారు. వారి ప్రధాన డిమాండ్లలో ఒకటైన గన్నీ బ్యాగులను ఏర్పాటు చేశారు. దాంతో శుక్రవారం కాంటాలు కానీ ధాన్యంతో పాటు శనివారం మార్కెట్‌కు వచ్చిన 10,035 బస్తాల ధాన్యానికి హమాలీలు కాంటాలు పూర్తి చేసినట్లు మార్కెట్ కార్యదర్శి రాహుల్ తెలిపారు. మార్కెట్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాధావిధిగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత

- సీఐ రఘువీర్‌రెడ్డి

మాచిరెడ్డిపల్లెలో పారా మిలటరీ సిబ్బందితో కవాతు నిర్వహిస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి

నాగారం, ఏప్రిల్ 27 : శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామమైన మాచిరెడ్డిపల్లిలో పారా మిలటరీ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఒకరిపై ఒకరు రాజకీయ కక్షలతో దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ నాయకులు సమన్వయం పాటిస్తూ గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగారం ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ బి.ఎల్.పద్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎద్దుల బండ లాగుడు పోటీలు

మఠంపల్లి, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలో శుభవార్త దేవాలయ తిరుణాల సందర్భంగా శుభోదయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎద్దుల బండ లాగుడు పోటీలు కొనసాగుతున్నాయి. శనివారం ఆరు పండ్ల విభాగం జతలు కొనసాగాయి. విభాగంలో 9 జతలు పోటీలో ఉన్నట్లు శోభోదయ యూత్ అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి తెలిపారు. నాలుగు పండ్ల విభాగంలో గెలుపొందిన పశు పోషకులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు ఆదూరి కిశోర్‌రెడ్డి, గాలి చిన్నపరెడ్డి, గాదె మర్రెడ్డి, ఆదోరి మధుసూధన్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, బాల శౌరెడ్డి, గాదె విక్టర్‌రెడ్డి, కందుల కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జయబాల్‌రెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

గడ్డిపల్లి కేవీకేలో స్వర్ణోత్సవాలు

గడ్డిపల్లిలో మాట్లాడుతున్న కేవీకే ఇన్‌చార్జి పీసీ నరేశ్

గరిడేపల్లి, ఏప్రిల్ 27 : దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా శనివారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కేవీకేలో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే ఇన్‌చార్జి పీసీ దొంగరి నరేశ్ మాట్లాడుతూ.. పంటల సాగులో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు అనుసరించవలసిన విధానాలను ఎప్పటికప్పుడు రైతులకు వివరిస్తూ వారి ఆదాయంను మరింత పెంచేందుకు కేవీకేలు విశేషమైన కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాల ద్వారా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన విధానాలను వివరిస్తున్నట్లు తెలిపారు. రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సూచనలు, సలహాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఎల్ఓల పాత్ర కీలకం

- ఎంపీఓ శ్రీనివాస్

నాగారం, ఏప్రిల్ 27 : ఎన్నికల్లో బీఎల్ఓల పాత్ర కీలకమని ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు స్లిప్ అందేలా బీఎల్ఓలు పని చేయాలని ఎంపీఓ దారా శ్రీనివాస్ అన్నారు. శనివారం ఫణిగిరిలో ఓటర్ స్లిప్‌ల పంపిణీలో ఆయన మాట్లాడారు,. బీఎల్ఓలు గ్రామస్థాయిలో కీలకంగా పని చేసి ప్రతి గ్రామంలో 100 శాతం ఓటరు స్లిప్‌లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు విడుదల చేయాలి'

నేరేడుచర్ల, ఏప్రిల్ 27 : రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, ఆయాల జీతాలను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గర్భిణులు, బాలింతలు, పసి పిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే పోషకాహారం అందించడమే కాకుండా ఐదేండ్ల లోపు చిన్నారులను ఉదయం నుంచి సాయంత్రం వరకు వారి ఆలనా పాలనలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వారి జీతాలను ఇంకా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్‌వాడీ వర్కర్స్ జీతాలను విడుదల చేయాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరిడేపల్లి, ఏప్రిల్ 27 : 33/11 కేవీ కీతవారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని సర్వారం, కట్టకొమ్ముతండా, లక్ష్మీపురం ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రావిరాల నగేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా ఫీడర్ పరిధిలోని వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

గోవింద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లక్ష్మయ్య

వెలిదండలో మాట్లాడుతున్న లక్ష్మయ్య

గరిడేపల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు వీసాల గోవింద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. వెలిదండ గ్రామంలో శనివారం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గోవింద్ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, నాయకులు శ్రీను, సాంబయ్య, కారింగుల బ్రహ్మయ్య, లచ్చయ్య, అంజయ్య పాల్గొన్నారు.

యోగా చేస్తున్న సాధకులు

సుదర్శన క్రియతో మానసిక ప్రశాంతత

- ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు శ్రీనివాసరావు

చిట్యాల, ఏప్రిల్ 27 : యోగ, సుదర్శన క్రియ, మెడిటేషన్ చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మనసును ఆదీనంలోకి తీసుకురావటమే సుదర్శన క్రియ అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు, సీనియర్ వలంటీర్ ఉమ, కోనేటి యాదగిరి, ఏరుకొండ నర్సింహ, బొడ్డు శ్రీను, పాకాల దినేశ్, పాకాల సత్యనారాయణ పాల్గొన్నారు.